జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం, మే 16 2025 www.prajajyothinews.com పేజీలు :10



## పొన్నం వేణు మాధవ్ మరణం న్యాయవాదులకు తీరని లోటు

### - మామిడి వెంకటరెడ్డి ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**రామన్నపేట ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**విధి నిర్వహణలో గుండెపోటుతో భువనగిరి కోర్టు ఆవరణలో మరణించిన సీనియర్ న్యాయవాది పొన్నం వేణుమాధవ్ మరణం న్యాయవాదులకు తీరని లోటు అని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేశారు వేణుమాధవ్ భువనగిరి జిల్లా కేంద్రంలో ఉంటూ న్యాయ వ్యవస్థ కు చుట్టుపక్కల ఉన్న సమాజానికి అనేక సేవలు అందించారని ఆయన కొనియాడారు ఆయన లేని లోటు న్యాయవాదులు ఈ సమాజానికి సేవలు అందించడంలో అడ్వకేట్స్ అందరూ తమ వంతు గా న్యాయవ్యవస్థకి సేవలు అందించాలని ఆయన అన్నారు తెలంగాణ బార్ కౌన్సిల్ నుంచి అందించే డబ్బులను త్వరగా అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కేమరామదాసు, ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు



## అపూర్వ స్వాగతానికి అబ్బురపడిన..

# అందగత్తెలు

- ప్రపంచ సుందరాంగులు మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి
- ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు
- 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు
- రాట్నం ఒడికి మురిసిపోయిన అందగత్తెలు

**భూదాన్ పోచంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి)** ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి పోచంపల్లి. ఇక్కత్ చీరలు, ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు. ఆకట్టుకున్న ఇక్కత్ చీరల ప్రక్రియ, డిజైన్ లు. అపూర్వ స్వాగతాని కి అబ్బురపడిన



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### గ్రామ పోలీస్ అధికారులు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



## రామచంద్రపురం లో

# కార్డెన్ సెర్చ్



మఠంపల్లి మే 15 ప్రజా జ్యోతి మఠంపల్లి మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ (నాఖా భంది) కార్యక్రమం డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి తనిఖీలు చేయడం జరిగినది.అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి. పిల్లలను ప్రయోజకులను చేయాలి.గొడవల ు,నేరాలకు పాల్పడితే కేసులు తప్పవు.ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం,పోలీసులు మనకోసం ఉన్నారు అని తెలపడానికే తనిఖీలు చేస్తున్నాం ఈ సందర్భంగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి రామచంద్రపురం గ్రామ ప్రజలతో మాట్లాడారు డిఎస్పి మాట్లాడుతూ ప్రజలకు మరింత పోలీసు సేవలను చేరువ చేస్తూ జిల్లా పోలీ సు శాఖ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం



## పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు

## ఎంపీ:చామల కిరణ్ కుమార్ రెడ్డి

### అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు:ఎమ్మెల్యే వేముల

### గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

# మెరుగైన చికిత్స అందించాలి

### - బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తను పరామర్శించిన కంచర్ల



**నల్గొండ మే 15 (ప్రజాజ్యోతి)** నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త తగుళ్ల వెంకన్న తీవ్ర అస్వస్థకు గురై స్థానిక సంరక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా పరామర్శించారు. అలాగే వైద్యులకు మెరుగైన చికిత్స అందించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ ,తిప్పర్తి మండల నాయకులు కందుల లక్ష్మయ్య, తగుళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంలో సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తేయాలి

### ఒక్కో నిరుద్యోగి 10 లక్షల వరకు అందించాలి

### బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్ డిమాండ్



**సంస్థాన్ నారాయణపురం, మే 15, (ప్రజాజ్యోతి) :** రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు నల్పరాజు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ మొదట సిబిల్ స్కోర్ నిబంధన లేదని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు సిబిల్ స్కోర్ ను అడ్డం పెట్టుకొని యువకులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతకు 6000 కోట్లతో ఐదు లక్షల మందికి రుణాలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి నేడు సిబిల్ స్కోర్ ను అడ్డం పెట్టుకొని రుణాలు ఇవ్వకుండా మోసానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం పై ఆశతో 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సివిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి ఒక్కొక్క నిరుద్యోగి 10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని నలపరాజు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వడదెబ్బకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**నడిగూడెం, మే15, ప్రజా జ్యోతి:**



పరిసరాలలో వేడి ఎక్కువగా ఉన్న కారణంగా సరియైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఎండలో అధిక పనుల వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందని , నడిగూడెం పల్లె దావఖా న వైద్యాధికారి డాక్టర్ గార్లపాటి హరి అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ గార్లపాటి హరి మాట్లాడుతూ.. వేడికి సంబంధించిన సమస్యల్లో వడదెబ్బ చాలా తీవ్రమైనదన్నారు. వడదెబ్బను నివారించడానికి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలన్నారు. వడదెబ్బకు గురైనపుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలని ఫ్యాను గాలి ధారాళంగా తగలనీయాలని ఓఆర్ఎస్ పాకెట్ను లీటర్ నీళ్లలో కలిపి తాపాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగరాదనీ అవసరమై వెళ్ళవలిస్తే నెత్తికి గొడుగు లేదా టోపీ రక్షణగా వాడాలన్నారు. వేసవికాలంలో వదులైన నూలు దుస్తులు ధరించాలని అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, వికారం, వాంతులను వడ దెబ్బ లక్షణాలు గా గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణమూర్తి, శైలజ, రాధా, ఆశ వర్కర్లు లక్ష్మి, శ్రీ లక్ష్మీ , సైదమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# తమ హయాంలోనే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసి చూపుతాం...!

### - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, మే 15, ( ప్రజాజ్యోతి )**. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అన్ని వ్యవస్థలలో అమలు చేసి చూపుతామని శాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం ఆయన నివాసం లో టి. ఆర్. జి. ఎస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించే రాష్ట్ర శిక్షణ తరగతులకుసంబంధించిన కరపత్రాలను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రవి నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను అధికారికంగా జాతీయ భాషల జాబితాలో గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి ఆ డ్రాఫ్ట్ ను పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గిరిజనుల ముందు వరసలో ఉండి కృషి చేశారన్నారు. గిరిజనుల సమస్యలపై వారి అభ్యున్నతికి నిత్యం కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు టి. ఆర్. జి. ఎస్ రాష్ట్ర విద్య–వైజ్ఞానిక శిక్షణ తరగతులలో అనేక అంశాలపై అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్,భాగ్య నాయక్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ నాయక్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంట గా కోకో

### - అదనపు ఆదాయం పొందుతున్న రైతులు



**మునగాల మే 15 (ప్రజా జ్యోతి):-** ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా కోకో పంటను సాగు చేస్తూ రైతులు అదనపు అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. మునగాల గ్రామం లో గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఆయిల్ పామ్ తోటను వేసి పంట సాగు చేస్తూ తద్వారా ఎకరానికి 10 టన్నుల ఆయిల్ పామ్ గెలలు తీస్తూ పామ్ ఆయిల్ గెలల ద్వారా ఆదాయం పొందుతున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఆయిల్ పామ్ తోటల్లో పామ్ ఆయిల్ చెట్ల నీడలో కో కో పంటను సాగు చేస్తున్నారు. ఎకరం ఆయిల్ ఫామ్ తోటలో 110 నుండి 130 మొక్కలను నాటుతున్నారు. నాటిన మూడు సంవత్సరాల తదుపరి కోకో పంట దిగుబడి ప్రారంభమవుతుంది. మునగాల మండల కేంద్రంలో ఆయిల్ పామ్ తోటలో కోకోను అంతర పంట గా సాగు చేస్తూనా ఎం వి రెడ్డి ఎకరానికి అదనంగా మరో 30000 రూపాయలు ఆదాయం పొందుతున్నారు. ఈ కో కో మొక్కలు పండిన పంటను (బై బ్యాక్) తిరిగి వారు కొనుగోలు చేసే పద్దతి లో క్యాడ్బరీ కంపెనీ వారు ఇట్టి మొక్కలను మొక్క ఒక్కంటి కు 35 రూపాయలకు విక్రయస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం కో కో మొక్కలు నాటిన ముస్కు దీనిష్ రెడ్డి, ముస్కు సాకేష్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో ఈ సంవత్సరం పంట దిగుబడి ప్రారంభం కావడం తో గురువారం పంట కోత ను ప్రారంభించారు. దీనితో ఎకరానికి 30వెయ్యుల రూపాయలు అదనపు ఆదాయం పొందుతున్నారని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేసే రైతులకు కో కో, బుష్ పేపర్ వంటి నీడ పంటలను చెట్ల నీడలో సాగు చేసి ఆదాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ కే శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు ఎంపీ:చామల కిరణ్ కుమార్ రెడ్డి

### అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే వేముల

### గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం





**చిట్యాల మే15(ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో గురువారం నాడు ఇందిరమ్మ ఇండ్ల కు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా అధికారులు ప్రభుత్వం అందించే ప్రతి స్కీమును ప్రజలకు అందే విధంగా చూడాలని అన్నారు. గ్రామంలో సమస్యలను త్వరితగతిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు 55 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. అంతేకాకుండా ఏమైనా మిగిలిన వారు ఉంటే రెండవ దఫాలో కచ్చితంగా అర్హులైన ప్రతి పేదవాడికి అందజేస్తాము సొంత ఇంటి కల నెరవేరుస్తామని అన్నారు. గ్రామ నాయకులు పలు సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు వాటిని త్వరగా తిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, తహసిల్దార్ జి కృష్ణా నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య,మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్,బట్టు ఐలేష్,ఏర్పుల పరమేష్,బొబ్బలి రామిరెడ్డి,నర్రా వేణు, దామనూరి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు

# టియుడబ్ల్యూజే(హెచ్ 143) నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు






**చిట్యాల మే 15(ప్రజా జ్యోతి)** టీయూడబ్ల్యూజే (హెచ్ 143) చిట్యాల మండల పూర్తి స్థాయి కమిటీనీ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కారంపూరి మధు, ప్రధాన కార్యదర్శి వాసా రామ్మోహన్,కోశాధికారి చెన్నోజు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు బొడిగే విజయ్ కుమార్ లు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిర్రబోయిన మల్లేష్,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము గిరి ల ఆధ్వర్యంలో పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కార్యనిర్వాహణ కార్యదర్శి గా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శులుగా అంతటి శ్రీనివాస్, బండ నవీన్,సహాయ కార్యదర్శిగా కంచుకొమ్ముల అనిల్,సాంస్కృతిక కార్యదర్శి గా మూడ వెంకటాద్రి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలో టియుడబ్ల్యూజే హెచ్143 సంఘం ను బలోపేతం చేస్తూ గ్రామస్థాయిలో ఉండే విలేకరుల సమస్యలను పరిష్కరించడానికి ఈ సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జిట్టా నరేష్, కొల్లోజు శ్రీకాంత్, కొమిదాల మహేందర్ రెడ్డి, దేశగోని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి

**-తక్కువ ఎరువులు వాడాలి ఎక్కువ దిగుబడులు పొందాలి**

**-రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన**





**సంస్థాన్ నారాయణపురం,మే 15, (ప్రజాజ్యోతి) :** తక్కువ రసాయనిక ఎరువులు వాడి ఎక్కువ దిగుబడులు పొందాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సుజాత, వాణిశ్రీ లు రైతులకు సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో గురువారం రైతు ముంగిట వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్తలు సుజాత, వాణిశ్రీలు మాట్లాడుతూ రైతులు నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడానికి తక్కువ రసాయనిక ఎరువులను వాడాలని సూచించారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడులను ఉపయోగి ంచి ఎక్కువ దిగుబడులను సాధించడానికి కృషి చేయాలని తెలిపారు. నాణ్యమైన విత్తనాలను కొనాలని వాటి రసీదులను పంటలు పండే వరకు దాచి పెట్టాలని సూచించారు. పంట మార్పిడి విధానం అమలు చేస్తే మరింత దిగుబడి వస్తుందన్నారు. అంతర పంట సాగులను చేపట్టాలన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి చెట్లను విరివిగా పెంచాలని రైతులను కోరారు. మండల వ్యవసాయ అధికారిని కే వర్షిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుజ్జ సింగిల్ విండో చైర్మన్ దోడ యాదిరెడ్డి, వైస్ చైర్మన్ చెన్నోజు బ్రహ్మచారి, ఏ ఈ ఓ లు శశిబిందు, సైదులు, అనురాధ, నవ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కీసరి నాగయ్య ముదిరాజ్



**గరిడేపల్లి,మే 15(ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కీసరి నాగయ్య ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ రాష్ట్ర పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా కీసరి నాగయ్య,ప్రధాన కార్యదర్శిగా పోలగాని సురేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని,తెలంగాణ అభివృద్ధి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే జరిగిందన్నారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామాల్లో పోటీకి సమయత్వం చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కి అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి చేసిన సేవలు మరవలేనివి అన్నారు. ఎన్నికకు సహకరించిన పార్టీ అధిష్టానికి, కార్యకర్తలకు నందమూరి,నారా అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడిని పలువురు ప్రశంసించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- ఎంఈఓ ఛత్రు నాయక్**

**గరిడేపల్లి,మే 15(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకే ఉన్నత చదువు,అనుభవం ఉంటుందని,నాణ్యమైన విద్య బోధించడంలో వారు ముందుంటారని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అన్ని సౌకర్యాలు ఉంటాయని ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్,వర్క్ బుక్స్ పలు రకాల అలవెన్స్ కల్పిస్తుందన్నారు. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఉపాధ్యాయులతో పాటు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు రవి,శ్రీను, నాగయ్య,పిడి సైదిరెడ్డి, పుష్పలత,విజయలక్ష్మి,రేణుక, సిఆర్పిల అశోక్ కుమార్, రామకృష్ణ,గ్రామస్తులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన ఖురేషిపై వ్యాఖ్యలు సరికావు

**-సిపిఐ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



**మఠంపల్లి మే 15 ప్రజా జ్యోతి** కాశ్మీర్లోని పహిల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడుల ను తిప్పికొడుతూ భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమానికి నాయకత్వం వహించిన టువంటి సోఫియా ఖురేషిని నిన్న బిజెపి మంత్రి అయినటువంటి విజయ్ షా పాకిసాన్ ఉగ్రవాదుల యొక్క సోదరీ అని ప్రస్తావించడాన్ని దేశద్రోహంగా పరిగణించి వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వం ఆదేశించినట్టు పాకిస్థాన్ లో ఉన్నటువంటి ఉగ్రవాద శిబిరాలను ఎంతో ధైర్య సాహసాలతో ధ్వంసం చేసి ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినటువంటి భారత జవాన్ సోఫియా ఖురేషిని మతం పేరుతో కించపంచడాన్ని సిపిఐ గా ఖండిస్తున్నామని, బిజెపికి చెందిన మంత్రి మరియు కొంతమంది నాయకుల వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే జవానులు చేసినటువంటి త్యాగాలను పక్కన పెట్టి దానిని బిజెపి పార్టీకి కీర్తి తెచ్చిపెట్టే విధంగా మాట్లాడుతూ అందులో కూడా మతాన్ని తీసుకురావడం చూస్తుంటే వారికి ఈ దేశ సైన్యం పైన ఎంత ప్రేమ ఉన్నదో తెలియ జేస్తుందని దేశ సైనికుల త్యాగాలను కించపరిచే విధంగా మాట్లాడడం సహించరానిదని వారు అన్నారు. ఉగ్రవాద దాడులను,మతపరమైన వ్యాఖ్యలను,సైనికుల త్యాగాలను వాడుకొని బిజెపి చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని గతంలో పుల్వామా దాడిని,పార్లమెంటు పై దాడి చేసిన సమయంలో బిజెపి తమ ఎన్నికల్లో వాడుకున్నట్టు ఇప్పుడు కూడా వాడుకుందామని ప్రయత్నిస్తుందని కానీ దాన్ని ప్రజలు తిప్పి కొట్టారని వారు అన్నారు. ఈ దేశ సైనికుల చేసిన పనిని మతం పేరుతో మాట్లాడినటువంటి బిజెపి మంత్రి విజయషా ను మంత్రివర్గం నుంచి తొలగించి దేశద్రోహిగా ప్రకటించి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఆటో పల్టీ ఒకరు మృతి మరొకరికి తీవ్రగాయాలు



**వలిగొండ మే15(ప్రజాజ్యోతి న్యూస్)** ప్రమాదవశాత్తు ఆటో పల్టీ పడి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని అక్కంపెల్లి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా రఘునాథ్ పెల్లి మండలంలోని కంచెనపెల్లికి చెందిన లాడే సుధాకర్, లాడే అంజాజీ లు ఇద్దరు కలిసి వాహన బ్యాటరీల వ్యాపార నిమిత్తం చౌటుప్పల్ కు వెళ్లి వ్యాపారం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాద వశాత్తు ఆటో పల్టీ పడి వాహనం నడుపుతున్న సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అంజాజీకి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టరం నిమిత్తం, అంజాజీకి వైద్యం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగందర్ తెలిపారు.

# సౌదీ లో కోదాడ వాసి అనుమానాస్పద మృతి



**కోదాడ టౌన్, మే 15 (ప్రజా జ్యోతి):** సౌదీ అరేబియాలో కోదాడ పట్టణానికి చెందిన షేక్. తాజుద్దీన్ దమామ్ పట్టణంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు పట్టణానికి చెందిన తాజుద్దీన్ జీవనం కోసం గత పది సంవత్సరాల క్రితం దమామ్ పట్టణానికి వెళ్లి కార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇటీవల కాలంలో తానే సొంతంగా ఒక వ్యక్తి పేరు మీద లైసెన్స్ తీసుకొని కూరగాయల దుకాణం పెట్టుకుని. నడిపిస్తున్నాడు. కుటుంబ సభ్యులు కపిల్ అనే వ్యక్తి వేధిస్తూ ఈనెల 8వ తారీఖున పెట్రోల్ పోసి హత్యచేశారని ఆరోపిస్తున్నారు. బుధవారం ఉదయం చనిపోయినప్పటికీ ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఉన్నారని సాయంత్రం తాజుద్దీన్ స్నేహితుల ద్వారా మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ విషయం తెలియడం కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతూ పట్టణంలోని 26 వార్డులో రోదనలు మిన్నంటాయి. వారిది అసలే నిరుపేద కుటుంబం కావడం మృదేహాన్ని కోదాడకు తీసుకువచ్చేలా ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ




**వలిగొండ మే15(ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలోని సుంకిశాల చెందిన ఏనుగు శంకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో పాలు కావడంతో ఆయనకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరు అయిన 24 వేల రూపాయలకు చెక్కును గురువారం బాధితునికి స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివ్వయ్య,ఈతాప రాములు, పోలేపల్లి వీరస్వామి,మొగిలిపాక నర్సింహ, వింజమూరి రమేష్, బాలకృష్ణ, బాల్ నర్సింహ, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి



**చిట్యాల మే 15(ప్రజా జ్యోతి)** గొర్రెల కాపరుల సమస్యలపై చిట్యాల మండలం యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు వినతి పత్రం అందజేయడం జరిగింది విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడు సాగర్ల నరేష్ మాట్లాడుతూ జాతీయ రహదారి దాటి రైలు కట్ట దాటితే తప్ప జీవనాధారం లేనటువంటి పరిస్థితి యాదవ సోదరులది రైలు కట్ట దాటకుండా కట్టకు ఫెన్సింగ్ వేయడం ద్వారా గొర్రెలు మేతకు పోవాలంటే వట్టిమర్తి చెరువుకు వచ్చే వరద కాలువ ఉన్న కంపచెట్లను తొలగించి గొర్రెల రాకపోకలకు వీలుగా ఉండే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ విషయంపై శాసనసభ్యులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాల యాదగిరి,జాల రవి,జాల అంజయ్య, మెడబోయిన చంద్రయ్య,సాగర్ల యాదయ్య,దామ నరసింహ,జాల ఎట్టయ్య,రేమడాల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్




**రామన్నపేట,మే 15 (ప్రజా జ్యోతి)** ఈనెల 20వ తేదీన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా అతని కుమారుడు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ టోర్నమెంట్ నకరేకల్ లో ప్రారంభిస్తున్నామని రామన్నపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ తెలిపారు. 18 వ తారీకు లోపు ఆసక్తి కల క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పున్న అమరేందర్,నోముల ప్రవీణ్, క్రాంతి, శివ, రవి, సాయి సాయి, అజార్, రిజ్వాన్, యశ్వంత్, కృష్ణ, మచ్చ గిరి, రంజిత్ సునీల్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది

**-గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నే పని చేయాలి**

**- కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం దామోదర్ రెడ్డి కుటుంబం**

**-కార్యకర్తల బలమే మా బలం**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 15(ప్రజాజ్యోతి)**:కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబమని మహబూబాద్ ఎమ్మెల్యే,సూర్యపేట నియోజకవర్గ పరిశీలకులు భూక్యా మురళి నాయక్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న అధ్యక్షతన సూర్యాపేట,చివ్వేంల మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.కార్యకర్తలందరి కుటుంబాల్లో పేరు ప్రఖ్యాతలుగాంచిన దామోదర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడం కొరకె అధిష్టానం ఈ సమావేశం నిర్వహించాలని ఆదేశాలిచ్చారన్నారు.మండల,గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీలో నిలబడాలని అనుకునే కార్యకర్తలు అప్లికేషన్ ఫారం పూర్తి చేసి అందజేయాలన్నారు.నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని నిలబడ్డ కార్యకర్తలకు అధిష్టానం పదవులు ఇస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికె విస్తృతస్థాయి సమావేశం నిర్వహించామన్నారు. 1984 నుండి రాజకీయంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉన్నారని వారి గురించి మాట్లాడే స్థాయి నాది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకలం రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్,తిరుమల ప్రగడ అనురాధ, చింతమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన: గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల మే 15(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం ఉరుమండ్ల గ్రామానికి చెందిన జనాపాల రామ్ నర్సయ్యకు 28,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రస్తుతం ఈరోజు కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదవాడు చికిత్స చేయించుకునే పరిస్థితిలో లేరు కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఏ హాస్పిటల్లోనైనా ఎంత ఖర్చుతో కూడుకున్న వైద్యమైన చేయించుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి,మాజీ ఎంపిటిసి పోలగొని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముథోల్ లో బుద్ధుడి విగ్రహాన్ని కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

**మిర్యాలగూడ, మే15 ( ప్రజాజ్యోతి ):** సంగారెడ్డి జిల్లా ముథోల్‌లో బుద్ధుని విగ్రహాన్ని తొలగించి, దళితులపై దౌర్జన్యం చేసిన మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవీపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు డిమాండ్ చేశారు. మతోన్మాదంతో స్థానిక బీజేపీ ఎమ్మెల్యే అండదండలతో దళిత మహిళలపై కొందరు దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. రాళ్లు రువ్వి, కర్రలతో కొట్టటం వల్ల మహిళల తలలకు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. గాయాలపాలైన వారిపైనే అక్రమ కేసులు పెట్టి రిమాండ్ చేయటమేంటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఘటనపై తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కెవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోంాటాలు తప్పవని హెచ్చరించారు.



# నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



**చందూరు మే 15 (ప్రజా జ్యోతి)** అంతపేట గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గతంలో నిరుపేదలకు ఇచ్చిన భూమిని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆర్డిఓ శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంతపేట గ్రామంలో నిరుపేదల ఇండ్ల స్థలాలకు సర్వేనెంబర్ 6/ఉ లో పట్టాలు ఇచ్చారని తమ భూమి దగ్గరికి లబ్ధిదారులు వెళ్తే అధికారులు అడ్డగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 1999 సంవత్సరంలో అంతంపేటగ్రామంలో ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ఆనాటి ప్రభుత్వం గుర్తించి 150 మందికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వం తమ గ్రామంలో గుడిసెలు వేసుకుంటే అప్పటి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. నిరుపేదలకు పట్టాలు ఇచ్చి, ఆ స్థలంలో మౌలిక వసతులు లేకపోవడం వలన ఇండ్ల నిర్మాణం చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, చండూరు సిపిఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, గట్టుప్పల సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, , గ్రామ శాఖ కార్యదర్శి%ఎ% అయితరాజు లక్ష్మయ్య, గూడెం నరసింహ, పెంటయ్య,సీపీఎం అంతంపేట నాయకులు తెలుసూరి సైదులు, మాధగోని కోటమ్మ, సత్తమ్మ నరసింహ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్సు సర్వీస్ ప్రారంభించిన:ఎంపీ, ఎమ్మెల్యే

## - దిల్ సుక్ నగర్ టు వెలిమినేడు నైట్ హాల్ట్ బస్ సర్వీస్ ప్రారంభం





**చిట్యాల మే 15 (ప్రజా జ్యోతి)** వెలిమినేడు ప్రజల సౌకర్యార్థం దిల్ సుక్ నగర్ నుండి వెలిమినేడు గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి బస్సు సర్వీసును ప్రారంభించిన ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీ ప్రయాణంలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించిందని అలాగే గ్రామీణ ప్రజల సౌకర్యార్థం బస్సు సర్వీస్సు ప్రారంభించడం జరుగుతుందని. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సు సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఎంపీ ఎమ్మెల్యేకు పంచాయతి సెక్రటరీ తాటికొండ లింగస్వామి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్యే పలువురు నాయకులు బస్సులో టికెట్ తీసుకుని గ్రామంలో జాతీయ రహదారి వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జి కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి, ఆర్టీసీ డిఎం సుమతి, ఆర్టీసీ సీఐ పావని, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ తాటికొండ లింగస్వామి, నాయకులు కొంపెల్లి వెంకటరెడ్డి, ఆరూరి శ్రీశైలం ప్రజాపతి,చీమల వీరేశం, దేశపోయిన మల్లమ్మ, కాటం సత్తయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాతి కిరణ్,ఏనుగు సుధాకర్ రెడ్డి,అంశాల సత్తయ్య, టేకుల అంజిరెడ్డి, అంశాల శ్రవణ్, బైకాని స్వామి, వెలిమినేడు ఆర్టీసీ అసోసియేషన్ బృందం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


**రామన్నపేట మే 15( ప్రజాజ్యోతి)** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి తండ్రి బండ గోపాల్ రెడ్డి మరణించగా దశదిన కార్యక్రమమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై గోపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,పున్న వెంకటేశం ,ఎండి ఆమీర్, జిల్లా నాయకులు బద్దుల రమేష్ ,అంతటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ దాసిరెడ్డి ,శ్రవణ్ రెడ్డి, నాయకులు కోనూరు ముత్తయ్య, జాడ సంతోష్, కోళ్ల స్వామి ,జెట్టి సైదులు, బొలుగుల కృష్ణ, ఎండి మోసబ్, గాదె శంకరయ్య ,యాదయ్య ,తదితరులు పాల్గొనడం జరిగింది.



# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని బిఆర్ఎస్ ధర్నా

- -తప్పులతడకగా నడిచిన సర్వే.
- -పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ
- -ఇందిరమ్మ కమిటీ నుండి గ్రామ శాఖ అధ్యక్షుని తప్పించాలి.
- - బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ

**మునగాల మే 15 (ప్రజాజ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అన్యాయం జరిగిందని అర్హులైన వారికి కాకుండా పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మునగాల మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కందికొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేసిన సర్వే తప్పులతడకగా ఉందని వెంటనే అధికారులు స్పందించి అర్హులైన వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశామని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉండడం వలన పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని వెంటనే ఇందిరమ్మ కమిటీ నుండి గ్రామ శాఖ అధ్యక్షుడిని తప్పించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు అందేలా మరొకసారి సర్వే నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ పార్టీ సీనియర్ నాయకులు ఎల్పి రామయ్య , రాజేష్, నల్లపాటి నాగరాజు, బీసీ సంఘం నాయకులు వల్లోజు వసంత కుమార్, గడ్డం లింగయ్య, కుందూరు అప్పారావు, జ్ఞాన సుందర్, నారగాని వెంకన్న, వేట శివాజీ, చిరంజీవి, రాజేష్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కలుషితమైతున్న కృష్ణ నీరు



**చండూరు మే 15 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపల్ కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు సమీపంలో గత వారం రోజులుగా పైప్ లైన్ లీకేజ్ వల్ల నీరు వృధాగా పోవడమే కాకుండా బురదతో కూడుకొని మళ్లీ అవే నీరు పైపులోకి వెళ్తున్నాయి. ఇక్కడ నుండి గ్రామాలకు ఇదే పైప్లైన్ ద్వారా నీరు వెళ్తుంది. అదే నీరు ప్రజలు తాగి అనారోగ్యానికి గురికాక తప్పదు. వారం రోజులు గడుస్తున్నా దాన్ని చూసి చూడనట్టు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది చూసిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ లీక్ చేసేది ఎవరు, దీని బాధ్యత ఎవరిది.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





**చివ్వెంల మే 15(ప్రజా జ్యోతి):** చివ్వెంల మండలం ఐలాపురం ఖమ్మం జాతీయ రహదారి పై కారు ప్రమాదం ఒక మహిళ అక్కడికక్కడే మృతి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భృగుమల్ల హరీష్ (33) భార్య మిట్టపల్లి కళ్యాణి (32) తో కలిసి తమ కారు TS04FJ 5985 లో హైదరాబాద్ నుండి ఖమ్మం అత్తగారింటికి బయలుదేరుతుండగా చివ్వెంల మండలం ఐలాపురం గ్రామ స్టేజి దాటిన తర్వాత రోడ్డు పై లారీ TS08UF 9656 నిలపగా కారు వెనక నుండి తగలగా ముందు సీట్లో కూర్చున్న హరీష్ భార్య కళ్యాణికి తలకు ఛాతికి మరియు ఇతర చోట్ల బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. హరీష్ కు ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడం వల్ల ఎటువంటి గాయాలు కాలేదన్నారు. మృతురాలి భర్త హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్వర్ తెలిపారు.

# డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి రూ.20,000/-

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజు రూ.20,000/- ఆర్థిక సహాయం అందజేత



**చండూరు మే 15 (ప్రజా జ్యోతి)** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన యంపల్ల నరేష్ (30) గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్ళి నరేష్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం తమ వంతుగా ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ చెరో ఇరవై వెయ్యిల రూపాయల చొప్పున మొత్తం 40,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన నరేష్ భార్యకు డిసిసిబి బ్యాంకులో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# రామచంద్రపురంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం పాల్గొన్న కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

**మఠంపల్లి మే 15 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ (నాఖా భంది) కార్యక్రమం డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి తనిఖీలు చేయడం జరిగినది. అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి. పిల్లలను ప్రయోజకులను చేయాలి. గొడవలు,నేరాలకు పాల్పడితే కేసులు తప్పవు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం,పోలీసులు మనకోసం ఉన్నారు అని తెలపడానికే తనిఖీలు చేస్తున్నాం ఈ సందర్భంగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి రామచంద్రపురం గ్రామ ప్రజలతో మాట్లాడారు డిఎస్పి మాట్లాడుతూ ప్రజలకు మరింత పోలీసు సేవలను చేరువ చేస్తూ జిల్లా పోలీసు శాఖ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. మంచి నడవడిక ఉన్నవారికి ఫ్రెండ్లీ పోలీస్,చెడు అలవాట్లు, అసాంఘిక చర్యలకు పాల్పడే వారికి చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపై కేసు నమోదు చేస్తాం,మీ వాహనాలకు సరైన పత్రాలు గాని డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడానికి తనిఖీలు నిర్వహిస్తున్నాం అన్నారు. రామచంద్రాపురం గ్రామంలో జరిగే అసాంఘిక చర్యల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు. అపరిచితులకు వ్యక్తిగత గుర్తింపు కార్డ్స్ ఆధార్, పాన్, లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డ్స్ ఇవ్వవద్దు. వ్యక్తిగత వివరాలు, గుర్తింపు కార్డులు అపరిచితులు ఇస్తే సైబర్ మోసగాళ్ళు వాటితో ఇతర రాష్ట్రాల్లో బ్యాంక్ ఖాతాలు తెరచి నేరాలకు పాల్పడతారు. మీకు తెలియకుండానే కేసుల్లో చిక్కుకుంటారు అన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్



ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని కోరారు. ఆడవారు ఇండ్లలో కూర్చుని డబ్బు సంపాదించవచ్చు అని ఇచ్చే ప్రకటనలు నమ్మివద్దు తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బు అనే కేటుగాళ్ల మాటలు నమ్మి డబ్బులు చెల్లించవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్తులో దాని ప్రభావం మన పిల్లల పై పడుతుంది. గంజాయి వినియోగం ప్రమాదకరం,ఇది నేరం దీనికి దూరంగా ఉండాలి. మన గ్రామం లోకి గంజాయి లాంటి మాదకద్రవ్యాలు రానివ్వొద్దు పిల్లల అలావాట్లపై నిఘా ఉంచాలి. కష్టం వృదా చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ తో అభివృద్ధి పథంలో నడవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ లో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి,హుజూర్నగర్ సిఐ చరమంద రాజు లు హుజూర్నగర్ పరిధిలోని ఎస్ఐ లు సోషల్ పార్టీ సిబ్బంది,మొత్తం 100 మంది సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా సరైన అనుమతి పత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో,ఒక కార్ సీజ్ చేయడం జరిగినది అని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపినారు.

# సదస్సుకు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను ఆహ్వానించిన వ్యవసాయ శాఖ అధికారులు





**మిర్యాలగూడ, మే 15,( ప్రజాజ్యోతి ) :** మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలో ఈ నెల16 న జరగనున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలుకార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లను ఆహ్వానిస్తూ వారికి కరపత్రాలను అందజేశారు వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్, కె. వి. కె శాస్త్రవేత్తలు . ప్రభుత్వం ముందస్తు చర్యలలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని గ్రామాలలో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉత్తమ రైతులు,వ్యవసాయ శాఖ అధికారులు అందరూ పాల్గొనడంజరుగుతుందనీ తెలిపారు. రైతులు అందరూ కార్యక్రమానికి హాజరై శాస్త్రవేత్తల సలహాలు సూచనలు అడిగితెలుసుకోవలసిందిగా కోరారు. ఆయన వెంట కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రావు ఉన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## గ్రామ పోలీస్ అధికారులు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**హాలియా,మే15(ప్రజా జ్యోతి) :** నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా యువతకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండి గ్రామ అభివృద్ధి నేర నియంత్రణకు తోడ్పడాలని పేర్కొన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాలకు బానిసలైన ఎంతోమంది యువకులకు కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకురావడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ వ్యవస్థను



వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు, సీఐ జనార్ధన్ గౌడ్,ఎస్ ఐ సతీష్ రెడ్డి,వీ పి ఓ సరిత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదలకు వరం



**మునుగోడు : మే. 15.( ప్రజా జ్యోతి)** మునుగోడు మండల పరిధిలోని చోల్లేడు గ్రామానికి చెందిన ఊడుగుండ్ల అనిత కృష్ణ కుమార్తెకు 60000/రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బూడిద లింగయ్య యాదవ్. పాల్వాయి జితేందర్ . అన్వర్. పాపయ్య . శ్రీను . ముత్యాలు తదితరులు పాల్గొన్నారు..

# అపూర్వ స్వాగతానికి అబ్బురపడిన అందగత్తెలు

**-ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి**

**-ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు**

**- 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు**

**-రాట్నం ఒడికి మురిసిపోయిన అందగత్తెలు**

**భూదాన్ పోచంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి)** ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి పోచంపల్లి. ఇక్కత్ చీరలు, ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు. ఆకట్టుకున్న ఇక్కత్ చీరల ప్రక్రియ, డిజైన్ లు. అపూర్వ స్వాగతాని కి అబ్బురపడిన అందగత్తెలు. రుంజా సంగీతానికి, ఫాషన్ షో సంగీతానికి మైమరచి లయబద్ధంగా నర్తించిన సుందరీమణులు. ప్రపంచ సిల్క్ సిటీగా, సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రసిద్ధి గాంచిన భూదాన్ పోచంపల్లి అంతర్జాతీయ సుందరీమణుల మన్ననలు పొందింది. గురువారం రోజున ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు భూదాన్ పోచారం పల్లి గ్రామాన్ని సందర్శించి, పోచంపల్లి చీరల తయారీ,డిజైన్,అద్దకం ఇక్కత్ వస్త్రాలను చూసి అబ్బురపడ్డారు. అంతేకాక రుంజా వాయిద్యం, సంస్కృతి,సాంప్రదాయ నాదస్వర ,కోలాటాల స్వాగతంతో మైమరచిపోయారు . సిందూరం, సంగీతం, చేతినేతల మధ్య కళాత్మకమైన ఈ సందర్శనం అతిథుల హృదయాలను రంజింపజేసింది. గ్రామ చేనేత పార్క్ ప్రవేశద్వారం వద్దే స్థానికులు సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్లకు స్వాగతం పలికారు. సిందూరం నుదుట దిద్ది, పువ్వుల మాలలు అందిస్తూ "పోచంపల్లికి హృదయపూర్వక స్వాగతం" అంటూ అందగత్తెలకు హృదయాలను హత్తుకునేలా ఆత్మీయ స్వాగతం పలికారు. పోచంపల్లి చేనేత టూరిజం పార్క్ ప్రవేశ దారం వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ" తెలంగాణ జరూర్ అనా" అంటూ నినదించారు. సందర్శన కంటెస్టెంట్ లు స్థానిక కళాకారుల నుంచి మెహందీ టాటూలు వేయించుకున్నారు. . మిస్ వరల్డ్ కంటెస్టెంట్ ల రూరల్ టూర్ నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాగం స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతోజిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు నేతృత్వంలోపోచంపల్లి గ్రామ చేనేత పార్కులోఅందాల భామల కోసం చక్కని ఏర్పాట్లు చేశారు. చేనేత పార్క్ కు ప్రపంచానికి పరిచయం చేసేలా వరల్డ్ టూరిజం లో ప్రత్యేక





గుర్తింపు దక్కేలా చక్కగా ప్రమోట్ చేశారు. 3 గంటలకు పైగా సాగిన కార్యక్రమంలోని స్థానిక కళాకారులు వాయిద్యాలు, మెహందీ, చేనేత వస్త్రాల ప్రాధాన్యం, తయారీ, ఇక్కత్ చీరల ప్రత్యేక గుర్తింపును తెలియజేస్తూ స్థానిక సంస్కృతితో కంటెస్టెంట్ లను పూర్తిగా మమేకం అయ్యేలా చేశారు. .షో జరుగుతున్నంత సేపు ప్రపంచ అందగత్తెలు కళ్ళార్పకుండా చూస్తూ చప్పట్లు, కేరింతలతో ప్రోత్సహించారు. షో చివరలో ఫ్యాషన్ షో లో పాల్గొన్న యువతులను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు కలసి అభినందించారు. స్థానికులు ఈ షో ను ఆసక్తిగా తిలకించారు. ఈ ఫ్యాషన్ షో స్థానికులకే కాదు.. అందగత్తెలకు సరికొత్త అనుభూతి మిగిల్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన పోచంపల్లి చీరల డిజైన్ కూడా ఒక ప్రత్యేకత సంతరించుకుందని, భూదానోద్యమంతో భూదాన్ పోచంపల్లి ప్రసిద్ధి పొందగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో గుర్తింపు పొందాయని ,2021లో ఉత్తమ పర్యాటక గ్రామంగా ప్రపంచ ఖ్యాతి పొందినదాని తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కార్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని శతాబ్దాల నుండి పోచపల్లిలో చీరలు నేస్తున్నారని, ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని ,పోచంపల్లి చీరల ప్రక్రియ విశేషమైన అద్భుతమైన ప్రక్రియ అని,పోచంపల్లికి యునెస్కో గుర్తింపు రావడం ఆశా మాషీ కాదని అన్నారు. స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కొర్రా లక్ష్మి, రాచకొండ సిపి సుధీర్ బాబు, డిసిపి అక్షన్స్ యాదవ్, పోచంపల్లి టూరిజం పార్క్ ఎండి ఉపేందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు ఈ నెల 26 వరకు మిర్యాలగూడ డిపో నుండి ప్రత్యేక బస్సులు

## - డి ఎం రామ్మోహన్ రెడ్డి

**మిర్యాలగూడ,మే15, ( ప్రజాజ్యోతి ):** సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా గోదావరి, ప్రాణహిత, సరస్వతి త్రివేణి సంగమ స్థానం అయిన కాళేశ్వరం కు మిర్యాలగూడ నుండి ఈ నెల 26 వరకు స్పెషల్ బస్సులను నడపనున్నట్టు మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహనరెడ్డి తెలిపారు. గురువారం విలేఖరులతోమాట్లాడుతూ త్రివేణి సంగమంలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతీ నది పుష్కర పుణ్యస్నానాల కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్న నేపథ్యంలో 30 మంది ఉంటే బస్సు నడుపుతామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ నుండి వెళ్లే పెద్దలకు రూ. 1,500లు, పిల్లలకు రూ. 800లు ఛార్జీ ఉంటుందని ఆయన తెలిపారు. ఆదివారం కూడ బస్సు నడిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) భారతీబాయి ఉన్నారు.